క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో తీజ్ వేడుక



రాయపర్తి : మండలంలోని గణేష్‌కుంటతండాల్లో గిరిజనులు తీజ్ వేడుకను గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గిరిజన యువతులు తొమ్మిది రోజులుగా బుట్టల్లో పెంచుతున్న గోధుమగడ్డిని స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో తండావాసులు మూనావత్ శ్రీనివాస్‌నాయక్, మూనావత్ భాస్కర్‌నాయక్, మూనావత్ రమేష్‌నాయక్, అక్క, ఈర్యనాయక్, సోమ్లానాయక్, సుధాకర్ నాయక్, వెంకన్ననాయక్, సీతారాంనాయక్, సేత్రంనాయక్, దేవేందర్‌నాయక్, మంగులాలునాయక్, బాలునాయక్, అశోక్‌నాయక్, నిర్మల, స్మిత, రజిత, అనిత, కవిత, ఆశ, జముకు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్ నూకల పట్టివేత



చెన్నారావుపేట : మండలంలోని గురిజాలలోని గోలి రవీందర్‌కు చెందిన మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచిన 3 క్వింటాళ్ల పీడీఎస్ నూకలను విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ అధికారులు గురువారం పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్లు అనిల్‌కుమార్, రాకేష్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్, ఆర్‌ఐ యూసఫ్ అలీ పాల్గొన్నారు.

బీజేవైఎం స్టేట్ కోఆర్డినేటర్‌గా శ్రావణ్



రాయపర్తి : బీజేవైఎం స్టేట్ కోఆర్డినేటర్‌గా మండల కేంద్రానికి చెందిన ఎనగందుల శ్రావణ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన మీడియాతో మండల కేంద్రంలో గురువారం మాట్లాడారు. ఏబీవీపీ, బీజేవైఎంల్లో పలు పదవుల్లో పని చేయడంతో తనకు రాష్ట్రస్థాయి పోస్టు దక్కిందని చెప్పారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తామన్నారు.

జిల్లా కార్యదర్శిగా రాజు



చెన్నారావుపేట : మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన ఎర్ర రాజు బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా నియమితులైనట్లు జిల్లా అధ్యక్షుడు భరత్‌వీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజు విలేకరులతో మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ సిస్టం బహూకరణ



వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందకు చెందిన ఆడెపు కిశోర్ అతడి తల్లి మణెమ్మ 73వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ పాఠశాలకు రూ.10 వేల విలువైన సౌండ్ సిస్టమ్ (ఆంప్లిఫయర్)ను గురువారం బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం విజయ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా



పర్వతగిరి : బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మాజీ మండల అధ్యక్షుడు ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తాను స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో, పార్టీ మండల అధ్యక్షుడిగా క్రియాశీలకంగా పని చేసినట్లు పేర్కొన్నారు. అనివార్య కారణాల వల్ల పార్టీ క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు వివరించారు.

డెంగీ పీడితుడికి పరామర్శ



రాయపర్తి : డెంగీతో బాధపడుతున్న మండలంలోని వెంకటేశ్వరపల్లికి చెందిన గూబ అశోక్‌ను ఎస్‌ఆర్‌ఆర్ ఇన్‌ఫ్రా సంస్థల అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆస్పత్రిలో గురువారం కలిసి పరామర్శించారు. ఎలాంటి సహాయం అవసరమైన అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్, మాజీ ఉపసర్పంచ్ మంద సునీత యాకూబ్‌రెడ్డి, ఎన్ఎస్‌యూఐ పీహెచ్‌సీ నాయకుడు వల్లాల సుధాకర్, కుందూరు సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : జెండా ఎగరేస్తున్న మునిసిపల్ చైర్‌పర్సన్ రజని



పర్వతగిరి : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వెంకటస్వామి



రాయపర్తి : జెండా వందనం చేస్తున్న తహసీల్దార్, అధికారులు



వర్ధన్నపేట : జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు



రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

జిల్లాలోని నర్సంపేట, పర్వతగిరి, రాయపర్తి, సంగెం, ఖానాపురం, చెన్నారావుపేట, వర్ధన్నపేట, నల్లబెల్లి, గీసుకొండ, దుగ్గొండి, నెక్కొండ మండలాల్లో స్వాతంత్య్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయాల్లో, స్కూళ్లలో, గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో జాతీయ జెండాలను ఎగురవేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు జెండా వందనం చేసి ప్రసంగించారు.

– సాక్షి నెట్‌వర్క్



సంగెం : జెండా ఎగరేస్తున్న తహసీల్దార్



చెన్నారావుపేట : సొసైటీలో..



వర్ధన్నపేట : తహసీల్దార్ కార్యాలయంలో..



నల్లబెలి: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్



వర్ధన్నపేట : మునిసిపల్ కార్యాలయ ఆవరణలో..



ఖానాపురం : జెండా ఎగరేస్తున్న తహసీల్దార్



ఖానాపురం : జెండా ఎగరేస్తున్న హరిబాబు



గీసుకొండ : జెండా వందనం చేస్తున్న సీఐ



ఖానాపురం : జెండా వందనం చేస్తున్న ఎస్సై



రాయపర్తి : జెండా ఎగరేస్తున్న ఎస్సై



గీసుకొండ : మండల పరిషత్ కార్యాలయంలో..



గీసుకొండ : జెండా ఎగరేస్తున్న రవికుమార్



నర్సంపేట రూరల్ : జిల్లా ఆస్పత్రిలో..



నెక్కొండ: జెండా ఎగరేస్తున్న సీఐ చంద్రమోహన్



నెక్కొండ : జెండా ఎగరేస్తున్న రంజిత్‌రెడ్డి



దుగ్గొండి : జెండాను ఎగరేస్తున్న తహసీల్దార్



దుగ్గొండి : జ్యోతిరావుపూలే విద్యాలయంలో..

విద్యార్థులను ప్రోత్సహించడమే ధ్యేయం



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్న మేనేజర్ శ్రీధర్

● కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీధర్

నర్సంపేట : ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులను ప్రోత్సహించడమే ధ్యేయంగా కెనరా బ్యాంక్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యాజ్యోతి పథకం ద్వారా స్కాలర్‌షిప్ అందజేస్తోందని మేనేజర్ శ్రీధర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పీ పరిషత్ బాలికల హైస్కూల్‌లో 8, 9, 10వ తరగతి చదువుతున్న పసునూరి అక్షిత, బానోతు హారిక, రాంపాక స్పందనలకు రూ.5 వేల చొప్పున, 5, 6, 7వ తరగతుల విద్యార్థులు పులి ఈక్షణిక, హలావత్ నివేదిత, జయకృతిలకు రూ.3 వేల చొప్పున స్కాలర్‌షిప్ గురువారం ఆయన అందజేసి మాట్లాడారు. విద్యార్థులు స్కాలర్‌షిప్‌ను వినియోగించుకుని మెరుగైన ఫలితాలు సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ నవనీత, ప్రధానోపాధ్యాయుడు కాంతారావు, వైస్ హెచ్‌ఎం వాణి, అధ్యాపకులు రాజేష్, వాణి, శౌరి అసంతీన, మల్లయ్య, స్వామి, సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

‘విడియాల’ తోడ్పాటు అభినందనీయం



విద్యార్థులకు నగదు అందజేస్తున్న సురేష్

నల్లబెల్లి : మండలంలోని మేడపల్లి ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు రాంపూర్‌కు చెందిన ఎన్ఆర్ఐ విడియాల గీత–సుధాకర్‌రావు దంపతులు అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని మాజీ సర్పంచ్ చింతపట్ల సురేష్ అన్నారు. 2023–24 విద్యాసంవత్సరంలో పదో తరగతిలో మండల స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు గీత–సుధాకర్‌రావు దంపతులు పంపించిన నగదు పురస్కారాలను సురేష్ గురువారం అందజేసి మాట్లాడారు. పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా గీత–సుధాకర్‌రావు దంపతులు సుధాకర్‌రావు అతడి తల్లిదండ్రులు సూడమ్మ–గోపాల్‌రావు జ్ఞాపకార్థం 16 ఏళ్లుగా నగదు ప్రోత్సాహకం అందిస్తుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గీత–సుధాకర్‌రావు అందిస్తున్న ప్రోత్సాహకాన్ని విద్యార్థులు వినియోగించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన చందన, పూజితలకు రూ.5 వేల చొప్పున, ద్వితీయ స్థానంలో నిలచిన నందిని, అంజలి, కీర్తనలకు కలిపి రూ.5 వేల నగదు అందజేశారు. అలాగే హైస్కూల్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన క్రమంలో చందనకు రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన నందనికి రూ.5 వేలు ప్రోత్సాహకం అందించి అభినందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు విడియాల ప్రభాకర్‌రావు, హెచ్‌ఎం ఎ.కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కుమారస్వామి, కీర్య, జవహర్, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ టాపర్‌కు నగదు ప్రోత్సాహకం

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట స్కూల్ విద్యార్థిని గడ్డం అంజలి పదో తరగతిలో ఉత్తమ ఫలితం సాధించిన క్రమంలో ఆమెకు గడ్డం రేణుక–వెంకన్న దంపతులు గురువారం రూ.5 వేల నగదు ప్రోత్సాహకం అందజేశారు. అనంతరం వెంకన్న మాట్లాడారు. విద్యతోనే జీవితంలో ఉన్నతి సాధ్యమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. తొలుత అంజలిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో విద్యా సొసైటీ బాధ్యులు కూస కుమార్, తోట రవి, చిరంజీవి, సంజీవ, అజయ్, గాదె కుమార్, తదితరులు పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న వెంకన్న దంపతులు

‘కేంద్రం’ విధానాలతో సంక్షోభం

● ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్

నర్సంపేట : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలతో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయి రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. పట్టణంలోని ఓంకార్ భవన్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన ఉద్యమాలతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గి మళ్లీ కొంత కాలంగా గతంలో తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను, విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. వ్యవసాయాన్ని, రైతులకు కాపాడేందుకు ఈనెల 17, 18 తేదీల్లో పంజాబ్‌లోని చండీఘడ్‌లో నిర్వహించనున్న జాతీయ సమావేశాల్లో కార్యాచరణను నిర్ణయించనున్నట్లు తెలిపారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే పంటలకు కనీస మద్దతు ధర చట్టాన్ని తీసుకురావాలని, గత ప్రభుత్వం చేసిన రైతు వ్యతిరేక మూడు చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మహ్మద్ ఇస్మాయిల్, కుసుంబ బాబురావు, రాష్ట్ర నాయకుడు నాగెల్లి కొమురయ్య, జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్, నాయకులు కేశెట్టి సదానందం, గోనె రాంచందర్, బుడిమె సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీ విద్యార్థినికి ఐటీడీఏ చేయూత



రాయపర్తి : అర్హత పరీక్షలో ప్రతిభ చాటి ఐఐటీ భువనేశ్వర్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో సీటు సాధించిన మండలంలోని సూర్యతండాకు చెందిన మూనావత్ చిత్రాంజలికి ఐటీడీఏ నుంచి మంజూరైన రూ.60,890 చెక్కును ఆమె తండ్రి శంకర్‌కు మంత్రి సీతక్క స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కూతురును కష్టపడి చదివిస్తుండడం పట్ల శంకర్‌ను మంత్రి అభినందించారు.

విద్యుత్ మీటరు తప్పనిసరి



పర్వతగిరి : ప్రతీ ఇంటికీ విద్యుత్ మీటరు తప్పనిసరిగా ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు తెలిపారు. మండలంలోని దేవీలాల్‌తండాలో పలువురికి ఆయన గురువారం విద్యుత్ మీటర్లు పంపిణీ చేసి మాట్లాడారు. తండాల్లో ప్రజలకు అవగాహన కల్పించి మీటర్లు బిగించుకుని విద్యుత్ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అన్ని తండాల్లో మీటర్లు ఏర్పాటు చేసుకుంటే అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పాలాభిషేకం



దుగ్గొండి : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పథకాన్ని అమలు చేయడాన్ని పురస్కరించుకుని మండలంలోని తొగర్రాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆవుల నర్సింహారెడ్డి, అమ్మ రోహిత్, రాసచేరాలు, నరిగె ప్రవీణ్‌కుమార్, మహేందర్, తిరుపతి పాల్గొన్నారు.

వీధి కుక్కలను నియంత్రించాలి

సంగెం : మండలంలోని పల్లారుగూడలో వీధి కుక్కలను నియంత్రించాలని కోరుతూ ప్రత్యేక అధికారి రాజుకు గ్రామస్తులు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం గ్రామస్తులు సమస్యను వివరించారు. గ్రామంలో వీధికుక్కలు గుంపుగా తిరుగుతూ దాడులు చేస్తున్నాయని తెలిపారు. వృద్ధులు, మహిళలు, చిన్నారులు ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటే బెంబేలెత్తుతున్నారని చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో శ్రీరామోజు వేణు, అక్రమ్, బొడ్డుపల్లి నాగరాజు, బొమ్మ నాగేంద్రబాబు, ఇప్ప సతీష్ తదితరులున్నారు.

నివాళి

వర్ధన్నపేట : మండలంలోని కట్ర్యాలకు చెందిన మాజీ ఎంపీటీసీ సుల్తాన్ దుర్గమ్మ భర్త సుల్తాన్ సారయ్య(63) గురువారం మృతి చెందగా ఆయన మృతదేహానికి ఎమ్మెల్యే నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు నిమ్మాని శేఖర్‌రావు, నరుకుడు వెంకటయ్య, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

ట్రాన్స్‌కో.. జరదేఖో..



సంగెం : మండలంలోని కాపుల కనపర్తిలోని ఇటుక బట్టీల సమీపంలోని కాట్రపల్లి రోడ్డులో సుమారు వారం రోజుల క్రితం గుర్తు తెలియని వాహనం ఢీకొని 11 కేవీ విద్యుత్ స్తంభం వంగింది. రోజులు గడుస్తున్నా అధికారులు, సిబ్బంది పట్టించుకున్న దాఖలాల్లేవు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో భూమి తడిచి స్తంభం నేలవాలితే దానికి ఇరువైపులా మరో నాలుగు స్తంభాలు విరిగిపోవడంతో పాటుగా మనుషులు, పశువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది. ఇకనైనా అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు : తిరుపతిరెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ
ఫోన్‌నంబర్ : 8333923915

గుడుంబా స్వాధీనం

చెన్నారావుపేట : మండల కేంద్రంలో ఎక్సైజ్ పోలీసులు గురువారం 5 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఆ శాఖ సీఐ నరేష్‌రెడ్డి విలేకరులకు వివరాలు వెల్లడించారు. వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా ఈర్యతండాకు చెందిన ధరంసోతు రాకేష్ ద్విచక్ర వాహనంపై గుడుంబాను తరలిస్తూ పట్టుబడ్డట్లు తెలిపారు. రాకేష్ నుంచి గుడుంబాతోపాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు. తనిఖీలో ఎస్సై రాజన్న, శార్వాణి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉపసర్పంచ్ మృతి

గీసుకొండ : మండలంలోని వంచనగిరి మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్‌రావు (75) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. రాజేశ్వర్‌రావు మృతి పట్ల మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి సంతాపం వెలిబుచ్చారు. బాధిత కుటుంబానికి రూ.50 వేల సాయం కాంగ్రెస్ నాయకుడు రడం భరత్ ద్వారా పంపించారు.

రోడ్డు ప్రమాదంలో ఆటోడ్రైవర్‌కు గాయాలు

గీసుకొండ : మండలంలోని ధర్మారం శివారులో వరంగల్–నర్సంపేట రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వంచనగిరికి చెందిన ఆటోడ్రైవర్ జనగాం శ్రీనివాస్ తీవ్ర గాయాలపాలయ్యాడు. శ్రీనివాస్ వరంగల్ నుంచి వంచనగిరికి ఆటో నడుపుతూ వెళ్తుండగా నర్సంపేట వైపు నుంచి వచ్చిన తార్ ఎస్‌యూవీ వాహనం ఢీకొట్టి పక్కనే ఉన్న విద్యుత్ పోల్‌కు తగిలింది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కూలి కింద పడిపోయింది. శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది.

ఆర్థికసాయం

రాయపర్తి : మండలంలోని పెర్కవేడుకు చెందిన మేరుగు పద్మ అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి కోటకాలువ యువజన సమితి సభ్యులు రూ.10 వేల సాయం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో యువజన సమితి సభ్యులు కొంక మురళి, గొళ్లపల్లి సుధాకర్, కాంబోజు సుధాకర్, సుధాకర్, సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.